# పరిచయం

''దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదుగాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే'' (1 పేతురు 3:21).

1967లో మిస్సోరిలోని, స్ప్రింగ్ ఫీల్డ్ దగ్గరనున్న కాంపుహేప్పీ హాలులో కాంఫెయిన్ టీమ్ తర్ఫీదు కొరకు కూడుకోవడం జరిగింది. గత వేసవి కాలంలో నేను ఈ గుంపుతో కలిసి ఈశాన్య రాష్ట్రాల్లో పని చేశాను, అక్కడ జనులను క్రీస్తులోనికి నడిపించడానికి మేము ప్రయత్నించాం. బాప్తిస్మం పొందేలా జనులను ఒప్పించడంలో మేము విజయవంతంగా ఉన్నాం. అయితే బాప్తిస్మం పొందిన అనేకులు క్రీస్తు కొరకు నమ్మకంగా ఉండలేకపోయారు. వారి పాత జీవితపు పాపాలను విడిచిపెట్టి క్రీస్తు కొరకు క్రొత్త జీవితాలను ప్రారంభించేలా వారిని ఎలా ప్రోత్సాహించాలోయని మేము ఆశ్చర్యపోయాం. బాప్తిస్మం పొందిన వారి జీవితాలు సమర్పణ లేకుండా మార్చబడలేదని మేము గుర్తించాం. బాప్తిస్మమనేది అర్థరహితమైన మతాచారంగా కాక అది వారికి క్రొత్త జన్మ నిచ్చేదిగా దాన్ని మేము దృఢపరచాలనుకున్నాం.

బాప్తిస్మం కొరకు కనీసం ప్రాథమికమైన ఆరు భావాలు పేర్కొనబడ్డాయి:

మొదటి దృక్పథం, పవిత్రమైందిగాను, ఒకని పాపాలనుండి శుద్ధీకరించేదిగాను బాప్తిస్మాన్ని నిర్వహించే వ్యక్తి యొక్క సరియైన మాటల మీదను, క్రియల మీదను ఆధారపడియుంటుంది.

> క్రీస్తుచే వన్నె దిద్దబడిన కృపను పుట్టించడానికి సంబంధించిన దానివరకు ఒక మత సంబంధమైన కార్యం ఒక పవిత్ర గుర్తుగా ఉంటుంది. ఈ గుర్తు కృపను సూచించడం మాత్రమే కాకుండ నిజానికి దాన్ని కల్గిస్తుంది ... ఆ విధంగా సువార్తికుడు బాప్తిస్మం కొరకై ఒక వ్యక్తి యొక్క తల మీదికి నీళ్లను కదిలిస్తాడు ... సంఘ పరంగా ఆ సువార్తికుడు పలికిన మాటలవలన ఆ నీళ్లు పాపం యొక్క ప్రాచీన మచ్చలను తీసివేసేలా చేసి ఆ వ్యక్తిని ఆ సంఘ సభ్యునిగా చేస్తాయి.[1]

రెండవ దృక్పథం, విధేయత కార్యంగా, తన పాపాలనుండి ఒకడు రక్షింపబడినట్టు బాప్తిస్మం చూపుతుంది. బాప్తిస్మం యొక్క ఉద్దేశం ''రక్షణను చూపడమే, దాన్ని సేకరించడం కాదు ... అది అలంకారపు ఉదాహరణ లేక రక్షణకు గుర్తు ... బాప్తిస్మం రక్షణకు అవసరమైందికాదు.''[2]

అపొ. 2:38ని గూర్చి *NIV Study Bible*ల్లో యిలా వ్యాఖ్యానించబడింది, ''బాప్తిస్మం క్షమాపణను యిస్తుందని కాదు. కాని, బాప్తిస్మం దేనికి గుర్తుగా నిలిచియుందో దాని ద్వారా క్షమాపణ వస్తుంది.''[3] అదే బైబిల్లో అపొ. 22:16మీద యిలా వ్యాఖ్యానించబడింది, ''బాప్తిస్మమనేది అంతరంగ కృపకు బాహ్యపు గుర్తుగా ఉంది. వాస్తవం; గుర్తు అనేవి క్రొత్త నిబంధనలో దగ్గర సహవాసం కలిగియున్నాయి.''[4]

మూడవ దృక్పథం, క్రీస్తు యొక్క ఆజ్ఞగా, దృశ్యమైన సంఘంలోనికి అది ఒకనిని తెస్తుంది.

బాప్తిస్మం క్రీస్తుచే నియమింపబడిన క్రొత్త నిబంధన చర్య, బాప్తిస్మం పొందిన వారిని దృశ్యమైన సంఘంలోనికి గౌరవపదంగా స్వీకరించడమే కాదు, క్రీస్తులోనికి కట్టబడ డానికిని, మరు జన్మకును; పాప క్షమాపణకును, దేవునికి యేసు క్రీస్తు ద్వారా తన్ను తాను అప్పగించుకొని నూతన జీవము కలిగి నడుచుకొనడానికిని అది కృప యొక్క నిబంధనకు గుర్తుగాను, ముద్రగాను కూడ ఉంది.[5]

నాల్గవ దృక్పథం, కర్మకాండగా, అది వయస్సు వచ్చిన వానికిగాని లేక శిశువుకు గాని (నామకరణం చేసినప్పుడు) ప్రభువునకు సమర్పించే ఉత్సవంగా అది ఉంది. ప్రభువు కొరకు ఆ బిడ్డను పెంచేలా శిశువు యొక్క తలిదండ్రులు సహా సమర్పించబడడం ఇందులో చేర్చబడింది.

బాప్తిస్మం, క్రొత్త నిబంధనకు గురుతైయుండగా, అవసరమైన తర్ఫీదు యిస్తామని అభయమిచ్చిన తల్లిదండ్రుల యొక్క గాని, పోషకుల యొక్క గాని విన్నపం మీద చిన్న బిడ్డలు బాప్తిస్మం పొందవచ్చు.[6]

అప్పుడు, బాప్తిస్మం సూచించేదేమి? ఒకని పాపాలు కడిగివేయడం కాదు; ఎందుకంటే యేసు క్రీస్తునందలి విశ్వాసం ద్వారానే కడిగివేయబడడమనేది వస్తుంది (ఎఫెసీ. 1:7). అయితే యెహోవా దేవునికి భక్తి పూర్వకంగా ఒకడు సమర్పించబడడాన్ని గూర్చి అది సాక్ష్యమిస్తుంది. ఆయన చిత్తాన్ని జరిగించేలా తన్ను తాను అప్పగించుకోవడం బహిరంగంగా అది ప్రదర్శిస్తుంది.[7]

ఐదవ దృక్పథం, బాప్తిస్మం పొందినవాడు దాన్ని అర్థం చేసుకున్నా లేకపోయినా దేవునియందు విధేయత చూపడంలో విశ్వాసపు క్రియగా, బాప్తిస్మం పాపక్షమాపణను దానితోపాటు బాప్తిస్మానికి సంబంధించి దేవుడు వాగ్దానం చేసిన యితర లాభాలన్నిటిని అది తెస్తుంది.

... పాపక్షమాపణను గూర్చి ఆ వ్యక్తి ఎరుగకపోయినా, అతని బాప్తిస్మాన్ని లేఖనానుసారంగా ఎంచాలి. గనుక, బాప్తిస్మం పొందే సమయంలో ''పాపక్షమాపణ'' యొక్క ప్రాధాన్యతను ఒకడు గ్రహించియుండాలి అనే భావన సరియైనది కాదు.[8]

క్రీస్తునందు యథార్థమైన విశ్వాసముండి బాప్తిస్మం ఏర్పరచిన నమూనాను గాని, స్వభావాన్ని గాని ఆ సమయమందు బాప్తిస్మం పొందేవాడు సరిగా తెలియజేయబడక పోయినా, తిరిగి బాప్తిస్మం పొందాలి అనే పక్షం వారికంటే ఇంత అల్పమైన విషయంలో తిరిగి బాప్తిస్మం అనేదానికి అలెక్సండ్రు కాంబెల్ అనే వ్యక్తి పూర్ణమైన వ్యతిరేకంగా ఉంటాడు. న్యాయ సమ్మతంగా అతడు ఆలోచించింది ఏది కూడ మొదటి బాప్తిస్మం సమయంలో క్రీస్తునందలి విశ్వాసం లేనివాడై ఉంటేనే తప్ప ఒక వ్యక్తి తిరిగి బాప్తిస్మం పొందడాన్ని అతడు అంగీకరించడు.[9]

ముంచడం అనే నమూనాకు సంబంధించిన ఆ ప్రయోగం యొక్క భావం ఏమంటే ముంచబడిన వారికి సంబంధించినంతవరకు వాగ్దానం చేయబడిన దీవెనయందు, ఇటు ముంచిన వానికిగాని అటు ముంచబడిన వానికిగాని ఏ బాధ్యతయు విధింపబడలేదు. అది దేవునికి సంబంధించింది, నరునికి కాదు. కొన్ని షరత్తులు మీద దీవెనలు

ఆధారపడినందున, షరత్తులను చేపట్టినవారికి, ఆ వాగ్దానం పొంద దగినట్టుగా ఆయన వాక్యం ఎంత మంచిగా ఉంటుందో ఆయన కూడ అంత మంచిగా ఉంటారు. నేను దేనికి పాత్రుడనో అది నాకు తెలియకపోయినంత మాత్రాన ఆయన దాన్ని నిలిపివేస్తాడు అని తలంచడం బహు అర్థరహితంగా ఉంటుంది. అది నెరవేర్చబడడానికి షరత్తుగా ఆ జ్ఞానం కలిగియుండాలని చెప్పబడినంతవరకు కేవలం ఆ వాగ్దానాన్ని ఎరుగనంత మాత్రాన దీవెనను అతడు పోగొట్టుకోడు. అలాటి షరత్తు ఉన్నట్లు క్రొత్త నిబంధన యొక్క ఏ పాఠకుడునూ ఊహించలేడు.[10]

ఈ పఠనంలో పరిశీలించిన ఆరవ దృక్పథం. బాప్తిస్మమనేది దేవుని యెడల కనపరచే లేఖనానుసారమైన విధేయత. దీన్ని పరిశీలించడమే ఈ పరంపర పాఠాల యొక్క ఉద్దేశమైయుంది. బాప్తిస్మమందు, యేసే క్రీస్తనియు, ప్రభువనియు, రక్షకుడనియు, మరియు దేవుని కుమారుడనియు విశ్వసించే ఒకడు (యోహాను 3:16; అపొ. 2:36), ఆయన రక్తం తన పాపాన్ని క్షమిస్తుందనే విశ్వాసం కలిగి (రోమా 3:25), యేసును ధరించుకొనేలా (గలతీ. 3:27), తన పాపాలు క్షమించబడడానికి (అపొ. 2:38) నూతన జీవము పొందేలా తన్ను తాను అప్పగించుకోవాలి (రోమా 6:4). ఈ విధంగా అతడు క్షమించబడినవాడై, క్రొత్తగా జన్మించినవాడై, దేవుని రాజ్యంలో (యోహాను 3:5), క్రీస్తు దేహమందు (1 కొరింథీ. 12:13) అనగా ఆయన సంఘమందు ప్రవేశిస్తాడు (ఎఫెసీ. 1:22, 23).

## ముగింపు

కొద్ది మార్పులతో, బాప్తిస్మం పట్ల ఎక్కువ గుంపులు. వ్యక్తుల యొక్క ప్రధాన భావాలు వీటితో చేర్చబడ్డాయి. కొన్ని భావాలు ఒకదానిపై ఒకటి పడుతున్నాయి, మరికొన్నియైతే ఒకదానికొకటి వ్యతిరేకంగా నిలిచియుంటాయి.

బాప్తిస్మం పొందే వ్యక్తినుండి ప్రభువైన యేసు ఏమి కోరుతున్నారు అనేదాన్ని నిర్ణయించడమే ఈ పఠనం యొక్క భారమైయుంది. బాప్తిస్మమిచ్చే నీటియందు పాపమును క్షమించగల శక్తి ఉందా? రక్షింపబడే వానియొక్క అంతరంగమందున్న కృపకు బాప్తిస్మమనేది బాహ్యపు గుర్తేనా? సమర్పణ (లేక) జనులను మతశాఖలలోనికి చేర్చుకోడానికి యిది ఒక గుర్తు మాత్రమేనా? బాప్తిస్మం పొందే వ్యక్తి దాని ఉద్దేశాన్ని గాని, నమూనానుగాని గ్రహించకపోయినా లేక తనయొద్దనుండి ఎదురు చూడబడిన సమర్పణను అతడు అర్థం చేసుకోకపోయినా బాప్తిస్మం చట్టరీతిగా చెల్లుతుందా? దేవుని కుమారునిగా ఉండగోరిన వానినుండి దేవుడు కోరేది అర్థరహితమైన కర్మకాండయేనా? మానవునితో తనకు ఉండవలసిన బాంధవ్యాన్ని, తనతో నరునికి సంబంధం కావాలని కోరిన దేవుడు వాని హృదయంనుండి విధేయత లేకుండా, దాని ఉద్దేశాన్నీ భావాన్నీ అతడు గ్రహింపకుండా ఎప్పుడైనా దేవుడు ఒక క్రియను వాని యొద్దనుండి కోరాడా? అతడు బాప్తిస్మం పొందినప్పుడు తనను తాను క్రొత్త జన్మకు అప్పగించుకోవాలా? దేవుడు దానితో చేర్చిన భావం యొక్క వెలుగులోనే ఒకడు బాప్తిస్మాన్ని అంగీకరించాలా?

దేవుడు దానితో ఎలాంటి భావనను చేర్చాడో అలాంటి భావన లేకుండా భౌతికమైన కార్యము జరిగించే వారి విషయంలో దేవుడు ఏమి కోరుతున్నాడో గ్రహించడానికి ఈ ప్రశ్నలకు సమాధానం

చెప్పవలసియుంటుంది. వీటికి సమాధానం కనుగొనడానికి ఏకైక మార్గం బైబిలును పరిశీలించి దేవుడు పలికిన దాన్ని తెలుసుకొనడమే.

సూచనలు

[1]Paul H. Hallett, *What Is a Catholic*? (New York: Macmillan Co., 1955), 125. [2]Joe T. Odle, *Church Member's Handbook* (Nashville: Broadman Press, 1962), 22. [3]Kenneth Barker, ed., *The NIV Study Bible* (Grand Rapids, Mich.: Zondervan, 1985), 1648. [4]Ibid., 1690. [5]Westminster Confession, Chapter XXVIII, Article I, *The Constitution of the Reformed Presbyterian Church of America* (Philadelphia, Penn.: Synod of Reformed Presbyterian Churches, 1949), 48. [6]*Manual*, 4th ed. (Kansas City: Nazarene Publishing House, 1923), 26. [7]*The Truth That Leads to Eternal Life* (New York: Watchtower Bible and Tract Society, 1968), 183. [8]Jimmy Allen, *Rebaptism*? (West Monroe, La.: Howard Publishing Co., 1991), 48. [9]Robert Richardson, *Memoirs of Alexander Campbell*, vol. 2 (Philadelphia, Penn.: J. B. Lippincott, 1868-70; reprint, Indianapolis, Ind.: Religious Book Service, 1976), 443-44, quoted in Allen, 84. [10]J. W. McGarvey, "What Is a Valid Immersion?'' *The American Christian Quarterly Review*, 1862, quoted in Allen, 94.